

# సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

న్యాల్‌కల్/ ఝరాసంగం, నవంబర్ 23 : జహీరాబాద్ పట్టణ సమీపంలోని ఆల్గోల్ చౌరస్తా సమీపంలో గురువారం జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు న్యాల్‌కల్ మండలం నుంచి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావుకు మద్దతుగా సీఎం కేసీఆర్ బహిరంగ సభ నిర్వహించారు. జహీరాబాద్‌లో మాణిక్‌రావు విజయం ఖాయమన్నారు. సభకు వెళ్లినవారిలో జడ్పీటీసీ సప్నకుమారి, ఎంపీపీ అంజమ్మ, వైస్ ఎంపీపీ గౌసుద్దీన్, నాయకులు నర్సింహారెడ్డి, భాస్కర్, చంద్రప్ప, పాండురంగారావుపాటిల్, పాండురంగారెడ్డి, బస్వరాజ్‌పాటిల్, ప్రవీణ్‌కుమార్, రాజ్‌కుమార్, సం గ్రాంపాటిల్, రాజేందర్‌రెడ్డి, భూమారెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అప్పారావుపాటిల్, తుక్కారెడ్డి, వెంకట్‌రెడ్డి, షకీల్‌హైమద్, సర్పంచ్‌లు పీటర్‌రాజ్, మారుతీయాదవ్, మల్లారెడ్డి, చంద్రన్న, శివశంకరయ్యస్వామి, ఎంపీటీసీలు దేశెట్టిపాటిల్, శివానంద శ్రీపతి, చంద్రన్న, పురుషోత్తంరెడ్డి తదితరులు ఉన్నారు.


న్యాల్‌కల్ : చీకూర్తి నుంచి సీఎం సభకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

**ఝరాసంగం మండలం నుంచి..**

ఝరాసంగం మండల పరిధిలోని అన్నిగ్రామాల నుంచి గులాబీ శ్రేణులు జహీరాబాద్‌లో నిర్వహించిన సీఎం ఆశీర్వాద సభకు తరలివెళ్లారు. సభకు వెళ్లినవారిలో సీడీసీ చైర్మన్ ఉమకాంత్‌పాటిల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశం, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


న్యాల్‌కల్ : మల్గి నుంచి సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


ఝరాసంగం : ఎల్గోయి గ్రామం నుంచి సీఎం సభకు వెళ్తున్న నాయకులు, కార్యకర్తలు

# సీఎం సభ సైడ్ లైట్స్

న్యాల్‌కల్/కోహీర్/మునిపల్లి/ఝరాసంగం, నవంబర్ 23 : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు మద్దతుగా గురువారం జహీరాబాద్ పట్టణ సమీపంలోని ఆల్ఫా ఫ్యాక్టరీ సమీపంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం సభకు సంబంధించి సైడ్ లైట్స్ వివరాలు ఇలా..

▶ ఉదయం 11 గంటల నుంచే బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు సభాప్రాంగణానికి రావడం ప్రారంభమైంది.

▶ ఉక్కపోతను సైతం లెక్కచేయకుండా నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు

▶ సీఎం కేసీఆర్ మధ్యాహ్నం 3.59 గంటలకు జహీరాబాద్‌కు హెలిక్యాప్టర్‌లో చేరుకున్నారు.

▶ సీఎం కేసీఆర్‌కు మంత్రి హరీశ్‌రావు, ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఎస్సీ కార్పొరేషన్, పరిశ్రమల అభివృద్ధి సంస్థల చైర్మన్లు నరోత్తం, తన్వీర్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ స్వాగతం పలికారు.

▶ హెలిక్యాప్టర్ నుంచి కిందకు దిగినవెంటనే ఎమ్మెల్యే మాణిక్‌రావు పాదాభివందనం చేశారు.

▶ 4.15 గంటలకు సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ప్రారంభించి 4.50 గంటల వరకు ముగించారు.

▶ సీఎం కేసీఆర్ దాదాపు 35 నిమిషాలపాటు అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు.

▶ రైతుబంధు కావాలా? వద్దా? అంటూ సీఎం ప్రశ్నించడంతో  కావాలి.. కావాలి అంటూ సమాధానం ఇచ్చారు.

▶ 3 గంటల కరెంట్ కావాలా?, 24 గంటల కరెంట్ కావాలా? అని సీఎం కేసీఆర్ అడగ్గా.. 24 గంటల కరెంట్ కావాలని ప్రజలు కేరింతలు కొట్టారు. అలా కావాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావును గెలిపించుకోవాలన్నారు.

▶ సభకు వచ్చామా.. పోయామా అనుకోకుండా గ్రామాలకు, పట్టాణాలకు వెళ్లి గత ప్రభుత్వాల చరిత్ర, పనితీరుతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై చర్చించుకొని ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు సీఎం సూచించారు.

▶ ఎల్ఈడీ టీవీలో సీఎం ప్రసంగాన్ని బీఆర్ఎస్ శ్రేణులు, మహిళలు, ప్రజలు అసక్తిగా వీక్షించారు.


▶ జహీరాబాద్ పట్టణంలోని పలు వార్డులకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు పాదయాత్రగా సీఎం సభకు తరలివచ్చారు.

▶ హెలిప్యాడ్, సభాప్రాంగణానికి చేరుకున్న సీఎం కేసీఆర్‌ను చూసి ప్రజలు, కార్యకర్తలు కేరింతలు కొట్టారు. వారికి సీఎం విజయకేతనం చేస్తూ అభివాదం చేశారు.

▶ ధరణి ఉండడంతోనే రైతులకు పెట్టుబడి సాయాన్ని హైదరాబాద్ నుంచి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తే.. టింగు, టింగ్‌మంటూ ఫోన్లు మోగుతున్నాయని సీఎం కేసీఆర్.. అనడంతో సభ ప్రాంగణం దద్దరిల్లింది.

⇨ సాయంత్రం 4.59 గంటలకు హెలిప్యాడ్‌కు చేరుకుని సీఎం కేసీఆర్ పటాన్‌చెరుకు బయలుదేరి వెళ్లారు.


న్యాల్‌కల్ : రేజింతల్‌లో నమూనా బ్యాలెట్‌ను వృద్ధులకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థిస్తున్న సర్పంచ్ కుతుబొద్దీన్


న్యాల్‌కల్ : మామిడ్గి గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


న్యాల్‌కల్ : రేజింతల్‌లో వృద్ధులతో మాట్లాడుతున్న నాయకులు

# జోరుగా ఇంటింటి ప్రచారం

న్యాల్‌కల్, నవంబర్ 23 : బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావుకు మద్దతుగా గురువారం రేజింతల్, కల్‌బేమల్, మామిడ్గి, శంషోల్లాపూర్, హద్నూర్, హుస్సెల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, నమూనా బ్యాలెట్‌ను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో సర్పంచ్‌లు చంద్రన్న, మహిపాల్, కుతుబొద్దీన్, నాయకులు ప్రవీణ్‌కుమార్, ఉపసర్పంచ్ షబ్బీర్‌ఖాన్, ఎంపీటీసీ సలీం, రాజ్‌కుమార్, బక్కారెడ్డి, తుక్కారెడ్డి, మాణిక్‌రెడ్డి, నర్సప్ప, మహేశ్, స్వామిదాస్, వెంకట్‌రెడ్డి, సాయిఅరుణ్‌కుమార్‌రెడ్డి, షఫీయొద్దీన్, ప్రేమ్‌సాగర్‌పాటిల్, సంతోష్‌పాటిల్, ఎల్లారెడ్డి, నింగప్ప ఉన్నారు.


జహీరాబాద్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు (ఫైల్)

# కృతజ్ఞలు తెలిపిన ఎమ్మెల్యే

- **సీఎం ఆశీర్వాద సభ విజయవంతంపై సంతోషం**
- **ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు**

జహీరాబాద్, నవంబర్ 23 : సీఎం కేసీఆర్ హాజరైన బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే మాణిక్‌రావు, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ ఉమ్మడి జిల్లా మాల్కాపూరం శివకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలను తీసుకవచ్చి సభను విజయవంతం చేసివారికి రుణపడి ఉంటామన్నారు. జన సమీకరణకు కృషి చేసిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, అధ్యక్షులు, ఇన్‌చార్జిలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు కారు గుర్తుకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు.

# అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు

న్యాల్‌కల్/ కోహీర్/ మునిపల్లి/ ఝరాసంగం, నవంబర్ 23 : జహీరాబాద్ పట్టణంలోని అల్ఫా ఫ్యాక్టరీ సమీపంలో నిర్వహించిన సీఎం ఆశీర్వాద సభలో సంస్కృతిక కళాకారులు తమ ఆటపాటలతో ఆలరించారు. ప్రజలు సభా వేదిక చేరిన తర్వాత కళాకారుడు ఏవూరి సోమన్న బృందం తెలంగాణ వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వ చేసిన అభివృద్ధి పనులు, చేపట్టిన సంక్షేమ పథకాలను ఆటపాటలతో వివరించారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో అర్థమయ్యేలా వివరించారు. కళాకారుల ఆటపాటలు ప్రజలను మంత్రముగ్దులను చేశాయి. ఏవూరి సోమన్న పాడిన పాట జహీరాబాద్‌లో దోపిడీ దొంగల భరతం పట్టిండూ మన మాణిక్‌రావు అన్నా.. గులాబీ జెండాలే రామక్క.. గుర్తును గుర్తించుకో.. పాటకు స్టేజీపైన ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు తోపాటు ప్రజాప్రతినిధులు, నాయకులు డ్యాన్స్ చేశారు.


ఆశీర్వాద సభలో కళాకారుల ఆటపాట


సభలో డప్పు కళాకారుల విన్యాసాలు